www.epaper.samayamdaily.net
APTEL/2006/18267

# సమయం

సామాన్యుల గళం
తెలుగు దినపత్రిక

సంపుటి - 18 | సంచిక 97 | ఎడిటర్ : వి. విక్రం కుమార్ | ఆదివారం 08, డిసెంబర్ 2024 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు 8 | వెల రూ. 5

## నిర్మాత దిల్ రాజుకు అత్యున్నత పదవి

తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం
ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

6

## మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?

నిరూపిస్తే...ఢిల్లీలో నడి బజారులో క్షమాపణలు చెబుతా
బిజెపి అధ్యక్షుడు నడ్డాకు ఇంం రేవంత్ సవాల్

5

# కాలుష్యం నుంచి విముక్తి కలిగిస్తాం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

యుద్ధప్రాతిపదికన ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా పనులు

కేసిఆర్ అసెంబ్లీకు రావాలి, వారి అనుభవాలను తెలంగాణ ప్రజల కోసం వినియోగించాలి

సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి

ఆనాడు వైఎస్సార్ చేతుల మీదుగా రింగ్ రోడ్డు, నేడు వెంకన్న చేతుల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు

యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ అవసరమైన పర్యావరణ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించింది

జనవరి నెలలో ఎస్ఎల్‌బిసి పనులు ప్రారంభించి 2 సంవత్సరాలలో పూర్తి చేస్తాం

నల్గొండ జిల్లాలో ఎస్.ఎల్.బీ.సి వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



మూసీ నది పునర్జీవ ప్రాజెక్టును నిర్మించి నల్గొండ జిల్లా వాసులకు పారిశ్రామిక వృద్ధాలు, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎల్.బీ.సి. వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి వర్గ సహచరులు, విప్ బిర్లా ఐలయ్య, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవా నికి నల్గొండ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికు ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ పోలీస్ కమీషనర్ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. - నల్గొండ, (సమయం న్యూస్)

5



## ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్

**నల్గొండ, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

నల్గొండ, నకిరేకల్ ,మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెముల వద్ద ఆవిష్కరించారు. అనంతరం ఆయన బ్రాహ్మణ వెల్లెముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో పూజలు చేశారు. 674.67 కోట్ల రూపాయల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టు లో భాగంగా ఇప్పటివరకు 469 కోట్లు ఖర్చయ్యాయి.ఈ పథకం కింద దాదాపు అన్ని ప్రధాన పనులు పూర్తయ్యాయి,కాగా బ్యాలెన్సింగ్ నెట్ వర్క్ పనులు మాత్రం పెండింగ్ లో ఉన్నాయి.ఈ పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొదటి విడతలో బ్రాహ్మణ వెల్లెముల ద్వారా 50 వేల ఎకరాల కు సాగు నీరు అందించనున్నారు.నల్గొండ జిల్లాలోని నార్కెట్ పల్లి,నల్గొండ, చత్యాల, మునుగోడు,రామన్నపేట,కట్టంగూరు,శాలి గౌరారం మండలాలలోని లక్ష ఎకరాలు సాగవుతుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుట్ట సుఖేందర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,నల్గొండ ,భువనగిరి ఎం పి లు కుందూర్ జయవీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎం ఎల్ ఎ లు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి,బాలు నాయక్,బీర్ల ఐలయ్య,మందుల శామ్యూల్,నేతి విధ్యా సాగర,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు

హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం కీలక నిర్ణయం
ముందస్తు నోటీసులివ్వాలని ఉద్యోగ సంఘాల డిమాండ్

వివరాలు 7లో

## కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే ఓ సర్వే ప్రతినిధి వెల్లడి
షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్



వివరాలు 7లో

## కాంగ్రెస్ అంటేనే ఏమార్చడం

పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్
ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన : మాజీ మంత్రి హరీశ్‌రావు

7



## నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం

10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు
పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కామారెడ్డి, డిసెంబర్7 (సమయం న్యూస్):**

నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవెన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, డ్యాం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచినా చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడూ నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో చర్చించి, దీన్ని



## తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం

2

## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు
వేములవాడ వివాదంపై మంత్రి కొండా సురేఖ

6

## సెక్రటేరియట్ వద్ద స్టాల్స్‌ను ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

ప్రజా పాలన ప్రజా దినోత్సవ సందర్భంగా ఈ నెల7వ తేదీన సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహ సమీపంలో ఏర్పాటుచేసిన ఫుడ్ స్టాళ్లను తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ ప్రసాద్ రావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం రవాణా శాఖ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి వేణుగోపాల్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబరుది అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు సత్యనారాయణ రఘు ప్రసాద్ పంకజ జోనల్ కమిషనర్లు అనురాగ జయంతి హేమంత్ కేశవ పాటిల్ అపూర్వచౌహాన్ ఉపేందర్ రెడ్డి వెంకన్న వాటర్ వర్క్స్ ఈడి మయంక్ మిట్టల్ సిఈ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తదనంతరం స్పీకర్, మంత్రి సలహాదారులు ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపాల్ సెక్రటరీ, జి హెచ్ ఎం సి కమిషనర్ అధికారులు తదితరులు హెచ్ ఎం డి ఎ గ్రౌండ్ ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఈ వేడుకలు సందర్భంగా ఘనమైన ఏర్పాట్లు చేసిన నందున నగర వాసులు తిలకించకన్నారు. తెలంగాణ వంటకాలు, ఇందిర మహిళ శక్తి స్టాల్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రజలకు తెలంగాణ వంటకాలు అందరినీ ఆకట్టుకుంటాయని అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8, 9 తేదీల్లో ప్రజా విజయోత్సవాలు ఉన్నందున ఆ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ పటిష్టమైన ఏర్పాట్లపై జిహెచ్ఎం సి కమిషనర్ జోనల్ అడిషనల్ కమిషనర్లు కు దిశ నిర్దేశించారు.

www.epaper.samayamdaily.net
APTEL/2006/18267
సమయం
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## 30 ఏళ్లలో 4లక్షల రైతు ఆత్మహత్యలు






సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం. సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాం గం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్ర స్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీం కోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

## దామరచర్లను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

**నల్లగొండ :** సీఎం రేవంత్ నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మించిన యాదాద్రి విద్యుత్ కేంద్రంతోపాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే దామరచర్లను పూర్తిగా ఆదీనంలోకి తీసుకున్న పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే అరెస్టుల పర్వం మొదలైంది. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావును హౌస్ అరెస్టు చేశారు. అదేవిధంగా నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితోపాటు పలువురు పట్టణ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో కూడా బీఆర్ఎస్ లీడర్లను ముందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయ కులు మండిపడుతున్నారు. తామేం తప్పు చేశామని అరెస్టు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# కడప ఉక్కు పరిశ్రమతో పాలకుల చెలగాటం

కడప ఉక్కు పరిశ్రమ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కాలంగా చెలగాటమాడుతున్నాయి. పరిశ్రమ వస్తే ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగు పడతాయని ఎదురు చూస్తున్నసీమ బిడ్డలఆశలు అడియాసలు అవుతున్నాయి. కడప స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని గత మంగళవారం లోక్‌సభలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ప్రకటించారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ఉంటుందా, ఊడుతుందా అని ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కేంద్రం చేసిన మరో ద్రోహం ఇది. 20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాయల సీమ యువతను ఇన్నాళ్ళుగా ఊరించిన పాలకుల నిజ స్వరూపం పార్లమెంట్ సాక్షిగా బయట పడింది. గత పది సంవత్సరాలకు పైగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మోసపూరితంగా వ్యవహరించారు. ప్రస్తుతం కేంద్రంలో తాము అధికారంలో వుండడానికి ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన బలమే ఆధారమనే స్పృహలో కూడా కేంద్ర పాలకులు లేరు. ఇందుకు ప్రధాన కారణం మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వెన్నెముక లేని రాజకీయ వైఖరులే. వ్యక్తిగత, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర పాలక, ప్రతిపక్షాల నేతలు కేంద్రం ముందు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నంత కాలం ఆంధ్రకు బిజెపి చేస్తున్న ద్రోహపూరిత వైఖరిలో మార్పు రాదు. కరువుకు కేరాఫ్ అడ్రస్ అయిన సీమలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి కడపలో బ్రహ్మణి ఉక్కు పరిశ్రమను నిర్మించాలని 2007 జూన్ 10న అంబవరం గ్రామ సమీపంలో శంకుస్థాపన చేశారు. రైతుల నుండి ఒక్క ఎకర భూ సేకరణ చేయకుండా అందుబాటులో వున్న 10 వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పరిశ్రమను నిర్మిస్తున్నామని ప్రకటించారు. పరిశ్రమను నిర్మించే బ్రహ్మణి స్టీల్ కంపెనీకి ఎకరం 18 వేల చొప్పున 10 వేల ఎకరాల భూమి అప్పగించారు. పరిశ్రమ ఒక్క అడుగు ముందుకు పడకపోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పాలకులు, వారి అనుచరులు వేల కోట్లు దండుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయే ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014లో కడపలో ప్రభుత్వ రంగంలోనే భారీ ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని అప్పటి కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి అధికార బిజెపి దానిని బలపరచింది. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన పదేళ్ళ తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2018లో ఎన్నికలకు సరిగ్గా ఐదు నెలల ముందు గండికోట రిజర్వాయర్ సమీపంలోని కంబాలదిన్నె గ్రామం వద్ద మరోసారి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ప్రభుత్వమే 4 వేల ఎకరాల్లో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని ఆయన ప్రకటించారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కేంద్ర బిజెపికి మద్దతుదారుడిగానే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో టిడిపి భాగస్వామిగా వుంది. ఆ కాలంలో కడప ఉక్కు గురించి కేంద్రంతో మాట్లాడి సాధించకుండా వారి బంధం చెడిన తర్వాత అప్పటి తన పార్టీ రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్‌తో 2018 జూన్ 20న కడపలో నిరాహారదీక్ష చేయించి, ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని హామీ ఇచ్చి ఆ దీక్షా నాటకానికి తెర దించారు. ఆ నేపథ్యంలోనే 2018 డిసెంబర్ 27న ఉక్కు పరిశ్రమకు రెండవసారి శంకుస్థాపన జరిగింది. తర్వాత జగన్ మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23న మూడోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ నిర్మాణంలో ప్రభుత్వరతో పాటు ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తూ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పి) పద్ధతుల్లో గ్లోబల్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పరిశ్రమకు ప్రతి సంవత్సరానికి రెండు టిఎంసీల నీరు, నాలుగు లైన్ల రోడ్లు, రైలు మార్గం ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లకు పని దొరికింది. పాలకులకు కమిషన్లు అందాయి. పరిశ్రమ మాత్రం ఒక్క అడుగు ముందుకు పోలేదు. తిరిగి 2023 ఫిబ్రవరి 15న ఇదే ఉక్కు పరిశ్రమకు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా పని ఒక్క అంగుళం కూడా ముందుకు జరగని ఏకైక పరిశ్రమ బహుశా ఇదేనేమో! వెనుకబడిన ప్రాంతాల గురించి మొసలి కన్నీరు కారుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, పరిశ్రమ పేరుతో కాంట్రాక్టు పనుల్లో కమిషన్లలో కోట్లు కొల్లగొట్టడానికి, ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి శంకుస్థాపనలు చేస్తూ రాయలసీమ ప్రజలను పాలక పార్టీలు పదేపదే మోసం చేస్తున్నాయి. రాష్ట్ర విభజన చట్టంలో రూపొందించిన అంశాలపై ఆనాడు కేంద్రంలో ప్రతిపక్ష పార్టీగా బీజేపీ నానా రగడ చేసింది. ప్రత్యేక హోదాతో పాటు, కడప ఉక్కు పరిశ్రమ గురించి నాడు తెలుగుదేశం, పవన్, జగన్‌తో కలిసి తిరుపతి సభలో ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఆ తర్వాత మాటల గారడీకి తెరలేపింది. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని సన్నాయి నొక్కులు నొక్కింది. సొంత గనులు లేకుండా ఉక్కు పరిశ్రమ నిర్మించలేమని మరో వాదన తెచ్చారు. 'సెయిల్' అధ్యయనం పేరుతో కడప ఉక్కు పరిశ్రమ నష్టాదాయకమని చెప్పారు. ఈ వితండ వాదనలు చేస్తున్న కేంద్ర బిజెపి ని నాటి అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి కనీసంగా కూడా ప్రశ్నించలేదు. పార్లమెంట్‌లో నిలదీసి ఉక్కు పరిశ్రమ సాధనకు ఉద్యమం చేయలేదు. కలిసిమెలిసి వున్నకాలం పూర్తయిన తర్వాత తెలుగుదేశం నాయకులు కేంద్రాన్ని విమర్శించడం ప్రారంభించారు. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని, రాయసీమలో రెండో రాజధాని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు 20 వేల కోట్ల నిధులు అంటూ 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్‌ను బిజెపి 2018 ఫిబ్రవరి 22న కర్నూలులో ప్రకటించింది. దీనికి ప్రతిగా 'ప్రజలను మభ్యపెట్టడంలో దిట్టలు మోడీ, అమిత్‌షాలని టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ తీవ్రంగా విమర్శించారు. వెంటనే బిజెపి రాయలసీమ వాదన అందుకుంది. వైసీపీ అధికారంలో వున్నంతకాలం కేంద్ర బిజెపికి పార్లమెంట్‌లో అండగా నిలచింది. వినాశకర బిల్లులు, విధానాలన్నింటినీ బలపరచింది. రాష్ట్రంలో అమలుచేసేందుకు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఇంతా చేసి కడపకు ఉక్కు పరిశ్రమను మాత్రం సాధించలేకపోయింది. టిడిపి, జనసేన పార్టీలు బిజెపి తో జతకట్టిన వెంటనే కడప ఉక్కు పరిశ్రమ వైసిపి కి గుర్తుకు వచ్చింది. కేంద్రం కడప ఉక్కును అడ్డుకుందని వైసిపి నాయకులు విమర్శించడం ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు కడప ఉక్కు గురించి హామీ ఇచ్చిన విషయం కడప జిల్లాలో రెండు ఎంఎల్ఏ సీట్లకు పోటీ చేసిన బిజెపికి తెలియదా? అప్పుడు ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ఎందుకు చెప్పలేదు? రాష్ట్రం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తా అని చెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కడప ఉక్కు లేదని కేంద్రమంత్రి పార్లమెంట్‌లో చెబుతుంటే ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించరు.



# తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం

పల్లెలే దేశాభివృద్ధి సూచికలు. ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వైఫై కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి సైబర్‌నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీసుస్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ-ఫైబర్ లక్ష్యం. టీ ఫైబర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ-ఎన్‌వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు తొలిదశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశాం. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)లో భాగంగా తొలిదశలో మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ-ఫైబర్ ట్రయల్ సేవలను ఈనెల 8న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. నిజానికి, ఈ స్కీంకు సంబంధించి గత సెప్టెంబర్ నుంచే రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది.




# భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

### ఐదుగురు యువకులు జలసమాధి

**భువనగిరి, డిసెంబర్7 (సమయం న్యూస్):**

చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళ్తుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశి డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడించారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# గురుకుల పాఠశాలల బలోపేతానికి తోడ్పాటు నందించండి

**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

గురుకుల పాఠశాలల బలోపేతానికి తోడ్పాటు నందించండి కానీ! నిర్వీర్యం చేసేటటువంటి పరిస్థితులను కల్పించవద్దు. గురుకుల జేఏసీ కేంద్ర కార్యాలయం నాగోల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ ముఖ్య బాధ్యులు ఇటీవల గురుకులాలపై వస్తున్నటువంటి ఆరోపణలు ఖండిస్తున్న సందర్భంగా రాజకీయ పార్టీలకు, వాటి యువజన సంఘాలకు విద్యార్థి సంఘాలకు గురుకుల జేఏసీ విజ్ఞప్తి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1971 వ సంవత్సరంలో పీవీ నరసింహారావు గారి ఆలోచనల మేరకు ఏర్పాటైనటువంటి ప్రభుత్వ గురుకుల వ్యవస్థ విజయవంతంగా నడుస్తున్నటువంటి పరిస్థితులను బేరీజు వేసుకొని గౌరవ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి సమయంలో 1984 సంవత్సరాలనుండి ఎస్సీ గురుకులాలు స్థాపించబడ్డాయి. జనరల్ గురుకులాలు మరియు ఎస్సీ గురుకులాల యొక్క అభివృద్ధిని చూసి 1998 ఎస్టి గురుకులాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 300 లోపు ఉన్నటువంటి గురుకులాలు తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 1023 గురుకులాలుగా ఏర్పాటు కావడం అనేటటువంటిది గురుకుల విద్యా వ్యవస్థ పైన మరియు అందులో పని చేస్తున్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం పైన ప్రభుత్వంకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గురుకులాలలో చదువుతున్నటువంటి ఆరు లక్షల మంది విద్యార్థులు పూర్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు చెందిన పేద మధ్యతరగతి వారు మాత్రమే. దురదృష్టవశాత్తు ప్రభుత్వ గురుకులాల్లో జరిగినటువంటి కొన్ని చిన్న చిన్న సంఘటనలను రాజకీయ పార్టీలు, వాటి అనుబంధ సంఘాలు తమ స్వార్ధ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూడడం పూర్తిగా ఖ%శీ%డించదగిన అంశం. ఈరోజు గురుకులాలలో ఉన్నటువంటి చిన్న చిన్న అంశాలు గత 20 సంవత్సరాలుగా ఉన్నటువంటివే. ఈ అంశాలు గతంలో ఎప్పుడు జరగలేనట్టుగా కేవలం ఇప్పుడే జరుగుతున్నట్టుగా కొన్ని రాజకీయ పార్టీలు వాడుకోవడం గురుకుల జేఏసీ పక్షాన ఖండిస్తున్నాం. గురుకులాల్లో జరుగుతున్నటువంటి చిన్న చిన్న సంఘటనలు కేవలం మానవ తప్పిదాలే తప్ప వ్యవస్థపరమైనటువంటి లోపాలు కాదని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాం. దురదృష్టం ఏంటంటే ఈ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులు కూడా సమస్యను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వాన్ని, ఇందులో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాన్ని దోషులుగా చిత్రీకరించడం పూర్తిగా ఖండించదగిన అంశం. గురుకుల జేఏసి పక్షాన విజ్ఞప్తి గురుకులాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో తీసుకుపోయే విధంగా సహకరించండి. ఈరోజు కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నటువంటి కార్యక్రమాల వల్ల గురుకులాలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం క్షణక్షణం భయభ్రాంతులకు గురవుతూ పనిచేస్తున్నారు. గతంలో గురుకులాలలో ఉన్నటువంటి నియంతృత్వ పోకడల నుంచి ఇప్పుడిప్పుడే ప్రజాస్వామ్యకమైన వ్యవస్థలో పనిచేస్తున్నామనేటటువంటి భావనలో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం గురుకులాల్లో నేడు ఉన్నది. కానీ ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల నుంచి వాటి అనుబంధ సంఘాల నుంచి వస్తున్నటువంటి ఒత్తిడి వల్ల 30 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగ వర్గం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నది అని గురుకుల జేఏసీ పక్షాన ప్రకటిస్తున్నాం. గతంలో జరిగినటువంటి అవినీతి అక్రమాల పైన గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదయినా విచారణ కు ఆదేశిస్తే 2012 నుండీ 2023 వరకు జరిగిన అన్ని అవినీతి అక్రమాలు మరియు విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన అనేక నష్టాలలో దోషులను శిక్షించడానికి, సాక్షాలతో సహా నిరూపించటానికి గురుకుల జేఏసీ పక్షాన పూర్తిగా సహకరిస్తామని ప్రకటిస్తున్నాము. వెంటనే విచారణ కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రస్తుత ప్రభుత్వము యొక్క చొరవ వల్ల పారదర్శకంగా జరిగినటువంటి విధానం వల్ల 9,000 కు పైగా నూతన నియామకాలు, మూడు వేలకు మందికి పైగా ప్రమోషన్స్, 4000 మందికి బదిలీలు జరిగి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు సంతోషంతో ప్రభుత్వం నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని పూర్తి చేయడానికి రెట్టింపు ఉత్సాహంతో పని చేయుచున్నారు. గత 8 సంవత్సరాలుగా పెరగని మెస్ చార్జెస్ వల్ల విద్యార్థులు అందిస్తున్నటువంటి డైట్ లో నాణ్యత లోపిస్తుందని అందువల్ల వెంటనే మిస్ చార్జీలు పెంచాలని సెప్టెంబర్ 28వ తారీకు రోజు గురుకుల చేసి పక్షాన ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించిన సందర్భంలో మొట్టమొదటి డిమాండ్ అయినటువంటి మేస్ చార్జీల పెంపుకు ప్రభుత్వం వెంటనే స్పందించి సుమారు 40 శాతం వరకు మిస్ చార్జీలు పెంచడం అనేటటువంటిది ఒక చారిత్రకమైనటువంటి అంశంగా గురుకుల జేఏసీ ప్రకటిస్తూ, పెరిగిన మెస్ ఛార్జీల వల్ల ఈరోజు గురుకులాలలో నాణ్యమైనటువంటి భోజనాన్ని అందిస్తున్నామని గురుకుల జేఏసీ పక్షాన స్పష్టంగా పేర్కొంటున్నాము. ఇకముందు గురుకులాలని రాజకీయాలకు వాడుకోవద్దని విజ్ఞప్తి చేస్తూ గురుకుల టీచర్స్ అందరూ దైర్యంగా ఇటు వంటి చర్యలను ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కృతజ్ఞతలతో! మామిడి నారాయణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్మధుసూదన్ జనరల్ సెక్రెటరీ జనార్ధన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలగోని నరసింహులు గౌడ్, రాష్ట్రఅధ్యక్షులు, గణేష్ జనరల్ సెక్రెటరీ, బిక్షం యాదవ్, వైస్ ప్రెసిడెంట్.

## ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మొదటి సారి పట్టుపడితే వేయి రూపాయల జరిమానా, రెండవసారి వాహనం సీజ్**

**క్రేజ్ వీల్స్ వినియోగం వల్ల రోడ్లకు నష్టం వాటిల్లుతుంది**

**పెద్దపల్లి, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**



ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ విని యోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నా యని, రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్తో ట్రాక్టర్ రోడ్లపై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్యుల వారి శత జయంతి

**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటిన మహనీయులు, సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్యుల వారి శత జయంతి నేడు. పద్యాన్ని ఆయుధంగా మలిచి పీడిత ప్రజలపక్షాన పోరాడిన యోధుడు దాశరథి. తన రచనలతో తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచి తెలంగాణ బిడ్డల్లో ఉద్యమస్ఫూర్తిని నింపిన మహాకవి. సాహితీ రంగంలో చెరగని ముద్రవేసిన దాశరథి గారు కథలు, నాటికలు, కవితలు, సినిమా పాటలు వంటి ఎన్నో రచనలు చేసి పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా గెలుచుకున్నారు. తాను చేసిన సేవలకు సముచిత గౌరవాన్నిస్తూ సాహితీ రంగంలో విశేష కృషి చేసిన వారికి దాశరథి సాహితీ పురస్కారాన్ని అందచేయడం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రారంభించారు.. ప్రతి సంవత్సరం దాశరథి జయంతిని అధికారికంగా నిర్వహించారు. వారి శత జయంతి సందర్భంగా పాటల పయోనిధి దాశరథికి వినమ్రపూర్వక నివాళులు.



యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగావాట్ల యూనిట్ 2 ని జాతికి అంకితం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. థర్మల్ స్టేషన్ లోని పైలాన్ ను ఆవిష్కరించిన సీఎం.కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు.

## 12వ జిల్లా స్థాయి ఇన్స్పైర్ & 52వ జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు అతిథిగా హాజరైన పోచారం



**బాన్సువాడ, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12వ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు 52వ జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25లి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి. ఈ కార్యక్రమానికి మా బాన్సువాడ పట్టణంలో జరుపుకునే అవకాశం కల్పించిన జిల్లా విద్యాశాఖ శాఖ అధికారులకు స్థానిక నాయకులకు ప్రతెక్య ధన్యవాదాలు. ప్రతిభను కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు పోచారం తమ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు కుషాల్, ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బాన్సువాడ, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 108 మంది ముఖ్యమంత్రి సహాయ నిధిలబ్ధిదారులకు రూ 34,47,500/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. పాల్గొన్న బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు. మండలాల వారిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల వివరాలు. బాన్సువాడ గ్రామీణ మండలం 20మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 5,36,000/- బాన్సువాడ మున్సిపాలిటీ 14 మంది %జవీ=ఖీ% లబ్ధిదారులకు రూ 6,16,000/- బిర్కూర్ మండలం 14 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 3,71,000/- నసురుల్లబాద్ మండలం 11 మంది లబ్దిదారులకు రూ 3,20,000/- మొస్రా మండలం 3గురు లబ్దిదారులకు రూ 80,000/- చందూర్ మండలం 5 గురు లబ్దిదారులకు రూ 1,69,500/- వర్ని మండలం 19 మంది లబ్దిదారులకు రూ 6,52,500/- రుద్రుర్ మండలం 13 మంది లబ్దిదారులకు రూ 3,73,500/- కోటగిరి మండలం 8 మంది లబ్దిదారులకు రూ 3,16,000/- పోతన్గల్ మండలం ఒక్కరికి రూ 13,000/- మొత్తం నియోజక వర్గం లో 108 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 34,47,500/-.

## సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన పోచారం



**బాన్సువాడ, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ఈరోజు అధికారులతో కలిసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయి లో నీరందించే విధంగా పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం రాకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులు చూసుకోవాలని సూచించారు. అనంతరం హన్మాజీపేట్ కొనాపూర్ శివారులో 12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న గిరిజన గురుకుల (బాలిక) పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరంలోగా భవన నిర్మాణం పూర్తి చెయ్యాలని సూచించారు. పోచారం గారి వెంట స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

సచివాలయంలో నూతనంగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, రచయిత జూలూరి గౌరీ శంకర్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేయడంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలతో కూడుకున్న తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడం తగదని ఆయన పిటిషన్లో పేర్కొన్నారు. సచివాలయంలో ఈనెల తొమ్మిదవ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ లో హైకోర్టును కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణను వేరు చేసేలా జరిగిన ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎంతో కీలకపాత్ర పోషించిందని పిటిషన్ లో తెలిపారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ తో పాటు ఎంతోమంది మేధావులు కలిసి విగ్రహాన్ని రూపొందించినట్లు పిటిషన్ లో పేర్కొన్నారు, ఇప్పుడు విగ్రహ రూపంలో ఎన్నో మార్పులు చేశారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాల స్థానంలో కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని అన్నారు దీని వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని పిటిషన్ లో పేర్కొన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న విగ్రహాన్ని మార్చొద్దని జూలూరి గౌరీ శంకర్ పిటిషన్లో కోరారు. ప్రజాప్రయోజన వ్యాజ్యం ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
తెలుగు దినపత్రిక

# క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**

**పెద్దపల్లి, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహాము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వెంకటేశ్వరరావు మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి గారు మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు. డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ మరియు సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు మరియు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచులు

**అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచ్‌ల సమస్యను లేవనెత్తుతామని కెటిఆర్ హామీ**



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తాజా మాజీ సర్పంచులు, 2019-24 మధ్యకాలంలో సర్పంచులుగా పనిచేసిన వారు, తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసి, తమ సమస్యలను వినిపించారు. వారు తమ పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి కేటీఆర్‌ని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించవలసిందిగా అభ్యర్థించారు. తమ పదవీ కాలంలో పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనము తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని మాజీ సర్పంచులు తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఈ బిల్లుల విడుదల కోసం తమ వంతు పోరాటం చేస్తూనే ఉన్నామని, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సకాలంలో బిల్లులు రాక చాలా మంది సర్పంచులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అప్పుల భారం తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భార్య పిల్లలపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, భూములను అమ్ముకొని, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న తమ పరిస్థితిని వారు వివరించారు. గ్రామాల్లో తిరగలేక, తలెత్తుకొని నడవలేని స్థితికి చేరుకున్నామని వారు కేటీఆర్ గారికి మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా తమకు రావాల్సిన బిల్లులను విడుదల చేయకపోవడం బాధాకరమని, ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. బిల్లుల విడుదల కోసం అనేకసార్లు ప్రస్తుత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, తమ ఆవేదనను అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తవలసిందిగా కేటీఆర్‌ని కోరినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ ఆదేశాలతో తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను లెవనెత్తుతామని కెటిఅర్ హామీ ఇచ్చారు.

## సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు, కలెక్టర్లు గ్రామాల్లో పర్యటించాలి






**శ్రీరామ్ తరణికంటి, సీనియర్ ఐఏఎస్ అధికారి, డైరెక్టర్, లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ, మిజోరామ్**

**ఉద్యోగులను సమన్వయం చేసుకొని వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలి**

**సంగారెడ్డి, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

అధికారులు , కలెక్టర్లు గ్రామాలను విస్తృతంగా పర్యటిస్తే గ్రామాల్లో సమస్యలు అధికారులకు తెలుస్తాయని వాటికి చాలా వరకు పై పరిష్కరించవచ్చు అని లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, శ్రీరామ్ తరణికంటి అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఐఏఎస్ అధికారుల శిక్షణను పరిశీలించడానికి తెలంగాణలో పర్యటిస్తున్న ఆయన శనివారం సంగారెడ్డిలో శిక్షణలో ఉన్న ఐఏఎస్ శిక్షణ అధికారి మనోజ్ శిక్షణను పరిశీలించడానికి సంగారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆయనకు స్వాగతం పలికారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని గురించి కలెక్టర్ వివరించారు. జిల్లాలో పలు అంశాల గురించి ఆయన ట్రైని కలెక్టర్ మనోజ్ కు బోధించారు. జిల్లాలో సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు కలెక్టర్లు గ్రామాల్లో తరచు పర్యటించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలను గురించి ఆరా తీశారు శానిటేషన్, పార్కింగ్, పబ్లిసిటీ, పట్టణ లలో ప్రధాన కూడళ్ళ వద్ద చెత్త వేసే స్థలాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను గురించి, మురికి వ్యర్థాలు చెరువులకు చేరకుండా తీసుకున్న జాగ్రత్తలు పై జిల్లా కలెక్టర్ కు,ట్రైని కలెక్టర్ కు, అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. మున్సిపల్ కార్మికులను ప్రోత్సహించే విధానం విధి నిర్వహణలో ఉద్యోగులతో ఎలా మసులుకోవాలి, వారితో సమన్వయంతో పనిచేసి వారికి అర్థమయ్యే విధంగా వివరించడం ద్వారా సత్ఫలితం పొందవచ్చు అన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్ షోకు భారీ ఏర్పాట్లు : సీఎస్ శాంతి కుమారి

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు లక్ష మంది మహిళలు హాజరు**

**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు నిర్వహించే ఎయిర్ షో కు భారీ సంఖ్యలో నగర ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున, వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా 8 వ తేదీన వైమానిక ప్రదర్శన, 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై నేడు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, అడిషనల్ సీపీ విక్రంజీత్ మాన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, భారతీయ వైమానిక దళం ఏర్పాటు చేస్తున్న ఎయిర్ షో లో తొమ్మిది సూర్యకిరణ్ విమానాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ రకమైన విన్యాసం చేయగల సత్తా ప్రపంచంలో కేవలం 5 టీమ్ లకు మాత్రమే ఉందని, అందులో ఒక టీమ్ హైదరాబాద్ లో చేయుట మన రాష్ట్రానికే గర్వ కారణం అని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రితో పాటు, రాష్ట్ర మంత్రులు, వీవీఐపీలు, వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు ఈ ఎయిర్ షో వీక్షించడానికి హాజరవుతున్నందున విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఎయిర్ షో లో సూర్యకిరణ్ కు చెందిన తొమ్మిది విమానాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ షోతోపాటు సాయంత్రం నిర్వహించే మ్యూజికల్ కాన్సర్ట్ కు నక్లెస్ రోడ్, పీవీ మార్గ్ లలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, వీరి సౌకర్యార్థం ఇప్పటికే ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎయిర్ షో అనంతరం రాహుల్ సింప్లి గంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ కార్యక్రమానికి కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున, తగు మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని పేర్కొన్నారు. లక్ష మంది మహిళల సమక్షంలో 9 న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు రోజైన 9 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సచివాలయంలో తెలంగాణా తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. సచివాలయ ఆవరణలో జరిపే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది పాల్గొంటారని, ఇందుకు తగు ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ సూచించారు. ఆవిష్కరణ సందర్భంగా దాదాపు 150 మంది ప్రముఖులు ఆసీనులయ్యేలా ప్రధాన వేదిక తోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదిక ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు, నగర ప్రముఖులకు ఆహ్వానాలను సకాలంలో పంపాలని తెలిపారు. అనంతరం, ఈ కార్యక్రమాలకు హాజరయ్యే వారి వాహనాల పార్కింగ్, వారికి కనీస సౌకర్యాల ఏర్పాటు, తదితర అంశాలపై మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, సీడీఎంఏ శ్రీదేవి, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. 9 వ తేదీన తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే స్వయం సహాయ బృందాలు మహిళలు, ఇతరులందరూ మధ్యాహ్నం నాలుగున్నర లోగా సభా ప్రాంగణానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నెక్లస్ రోడ్, పీపుల్స్ ప్లాజా, గోశాల రోడ్, నిజాం కాలేజ్, పబ్లిక్ గార్డెన్ లలో పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశామని నగర పోలీస్ అడిషనల్ కమీషనర్ విక్రంజీత్ సింగ్ మాన్ తెలిపారు. అయితే, ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళలను ఎక్కువ దూరం నడవకుండా వేదిక సమీపంలో వాహనాలను అనుమతించి, అనంతరం పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సి.ఎస్ సూచించారు.



## సిఎస్ శాంతి కుమారితో కెప్టెన్ అజయ్ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్7(సమయం న్యూస్) :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఎయిర్ షో ఆయన నేతృత్వంలో జరగనున్నది.

## జైలుకు వెళ్లే తొందరలో కెటిఆర్

**మంత్రి పొంగులేటి విమర్శలు**

**హైదరాబాద్,డిసెంబర్7(సమయం న్యూస్) :**

నేను బాంబులు అనగానే కేటీఆర్ ఉలిక్కిపడ్డారు.. బాంబులు పేలతాయి అనగానే ఢిల్లీకి ఎందుకు వెళ్లారు... కేంద్ర పెద్దలతో ఏం ఒప్పందం చేసుకున్నారని ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కేటీఆర్‌కు ఆత్రుత ఎందుకు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. తప్పు రుజువైనప్పుడు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. నేను అమిత్ షా కాళ్లు మొక్కిన అనడానికి సిగ్గుండాలి.. నా తల్లిదండ్రుల తర్వాత నేను కేసీఆర్ కాళ్లు మాత్రమే మొక్కిన. మెడలో పార్టీ కండువా వేసి ఆ కండువాతో నా గొంతు కోశారు. ఐదేళ్లు నా రాజకీయ జీవితం నాశనం చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు మానుకోవాలని హితవుపలికారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చేది లేదన్నారు. విగ్రహాలు ఉండాల్సిన చోటనే ఉన్నాయన్నారు. రైతులను యువకులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేశామని, యువకులకు 57 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఏడాది పాలనలో తాము చెప్పని హామీలు కూడా నెరవేర్చామన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా టీచర్,పేరెంట్స్ మీటింగ్

**కడప ఇంత అధ్వాన్నంగా ఉందా**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశ్చర్యం**

**అమరావతి,డిసెంబర్7(సమయం న్యూస్):**

ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఈ స్థాయిలో సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. తర్వాత తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు విన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. కడప మున్సిపల్ హైస్కూల్‌కు పవన్ మరోవైపు కడప మున్సిపల్ హైస్కూల్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చారు. ఆయనకు అధికారులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కడపలో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కలిసి అనంతరం మాట్లాడుతూ కీలక వ్యాఖ్యాలు చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. 014-19 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు రూ. 61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కడప ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారు కనుక ఈ ప్రాంతంలో ఇక సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నానని అయితే, కడపలో ఇంత నీటి సమస్య ఉందని అనుకోలేదని పవన్ పేర్కొన్నారు.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం తెలుగు దినపత్రిక


# మూసీ నది పునర్జీవ ప్రాజెక్టు నిర్మించి నల్గొండ




**వాసులకు కాలుష్యం నుంచి విముక్తి కలిగిస్తాం**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**
**యుద్ధప్రాతిపదికన ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా పనులు**
**కేసిఆర్ అసెంబ్లీకు రావాలి, వారి అనుభవాలను తెలంగాణ ప్రజల కోసం వినియోగించాలి**
**సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి**
**ఆనాడు వైఎస్సార్ చేతుల మీదుగా రింగ్ రోడ్డు, నేడు వెంకన్న చేతుల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు**
**యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ అవసరమైన పర్యావరణ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించింది**
**జనవరి నెలలో ఎస్ ఎల్ బి సి పనులు ప్రారంభించి 2 సంవత్సరాలలో పూర్తి చేస్తాం**
**నల్గొండ జిల్లాలో ఎస్.ఎల్.బీ.సి వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభ లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**

**నల్గొండ, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

మూసీ నది పునర్జీవ ప్రాజెక్టును నిర్మించి నల్గొండ జిల్లా వాసులకు పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎల్.బీ.సి. వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి వర్గ సహచరులు, విప్ బిర్లా ఐలయ్య, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవా నికి నల్గొండ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికు ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ పోలీస్ కమీషనర్ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరులతో కలిసి బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం డెలివరీ చానల్స్ ను ప్రారంభించి పైలాన్‌ను ఆవిష్కరించారు. దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండవ యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో 42 ఎకరాలలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రికి వేదమంత్రాలతో పురోహితులు ఆహ్వానం పలికారు. వైద్య కళాశాలను ప్రారంభించి అదే ప్రాంగణంలో 40 కోట్లతో నిర్మించే నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు, ప్రభుత్వ ఆసుపత్రి అదనపు బ్లాక్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ స్థలికి చేరుకున్న ముఖ్యమంత్రి బ్యాంకు లింకేజ్ ద్వారా 815 కోట్ల 73 లక్షల రూపాయల చెక్కును స్వశక్తి మహిళా సంఘాలకు అందజేశారు. నల్గొండ పట్టణంలో సెట్విస్ ద్వారా రెండు కోట్ల రూపాయలతో మహిళల కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభోత్సవం, 15 కోట్ల రూపాయలతో నిర్మించే హరిత హెూటల్, నల్గొండ పట్టణంలో 109 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు, 10 కోట్లతో నిర్మించే నూతన గ్రంథాలయ భవనం, కనగల్, తిప్పర్తి మండలాలలో నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా పూర్తి చేశారు. అనంతరం రాజీవ్ ప్రాంగణంలో బహిరంగ సభకు హాజరై ప్రజలనుద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సంవత్సరం క్రితం డిసెంబర్ 7, 2023న హైదరాబాద్ లోను ఎల్బి స్టేడియంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిందని, చరిత్రలో 2 జూన్,2014 కు ఎంత ప్రాధాన్యత ఉందో డిసెంబర్ 7,2023కు, డిసెంబర్ 7, 2024 కు అంతే ప్రాధాన్యత ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో నల్గొండ జిల్లా ముందు వరుసలో ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ భువనగిరి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారని, మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి త్యాగం చేసింది కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని సీఎం గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమర వీరుడు శ్రీకాంత్ చారి ది నల్గొండ జిల్లా అని, నిజాం లను తరిమి కొట్టిన సాయుదరంగ రైతు పోరాటానికి నల్గొండ జిల్లా నాయకత్వం వహించిందని, సాయుధ పోరాటం నుంచి ఎర్ర జెండాల పోరాటం వరకు నల్గొండ ముందు ఉందని సీఎం తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫ్లోరైడ్ మహమ్మరితో బాధ పడిన నల్గొండ జిల్లా, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల కాలంలో కూడా విముక్తి కల్గ లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నల్గొండ జిల్లా బాగు పడుతుందని ఆశించామని, ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారం కోసం ఎస్.ఎల్.బీ.సి , ఉదయ సముద్రం ప్రాజెక్టులు పూర్తి చేయాలని, 44 కిమి సొరంగ పనులను ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 500 పైగా గ్రామాలకు త్రాగు నీరు అందించే ఎస్.ఎల్.బీ.సి, లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ఉదయ సముద్రం ప్రాజెక్టు వైఎస్సార్ హయాంలో మంజూరు చేశారని, కేసిఆర్ సొరంగ పనులను, ఉదయ సముద్రం ప్రాజెక్టులను ఎందుకు నిర్లక్ష్యం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని సీఎం ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. సాగు నీటి పారుదల శాఖ మంత్రిగా నల్గొండ జిల్లా నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి అప్పగించామని, చిన్న ప్రాజెక్టు నుంచి పెద్ద ప్రాజెక్టు వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు నిధులు గ్రీన్ చానెల్ లో విడుదల చేస్తామని, ఎస్.ఎల్.బీ.సీ, ఉదయ సముద్రం, పిల్లాయ కాలువ, ధర్మా రెడ్డి కాల్వ మొదలగు పనులు వేగవంతంగా పూర్తి చేసి కృష్ణ, గోదావరి జలాలను తరలించి దేశానికే ఆదర్శంగా నిలబెడతామని అన్నారు. గతంలో వరి వేస్తే ఉరి అనే మాట కేసిఆర్ చెప్పారని, నేడు 8500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి వరి కొనుగోలు చేస్తున్నామని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 12 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. దేశంలో అత్యధికంగా 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, నల్గొండ రైతాంగం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఓడిపోయినా ప్రజా క్షేత్రం వదిలి పెట్టకుండా మేం పోరాటం చేశామని, ఫ్యాక్టరీ, పరిశ్రమలు, ఆర్.ఆర్.ఆర్, ఫ్యూచర్ సిటి, మెడికల్ కాలేజీ, ఫాక్స్ కాన్ కంపెనీ వంటి ప్రతి అంశానికి ప్రతి పక్ష నాయకులు అడ్డు పడుతున్నారని సీఎం మండిపడ్డారు. పరీక్షలు పెట్టవద్దు, ఉద్యోగాలు ఇవ్వ వద్దు, అనే రీతిలో ఉంటే ఎలా? అని,1200 మంది అమరుల త్యాగం కుటుంబ ప్రయోజనం కోసమా అని సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ ను ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటీ సంవత్సరంలో 55 వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది తమ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. గత 26 సంవత్సరాలలో గుజరాత్ , యూపి, మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఎక్కడైనా 55 వేల ఉద్యోగాలు మొదటి సంవత్సరంలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. మొదటి సంవత్సరంలో 25 లక్షల 50 వేల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రంది మాత్రమేనని, నల్గొండ జిల్లాలో 2 వేల 4 కోట్లు రుణమాఫీ జరిగిందని అన్నారు. గతంలో రైతులకు ఉచిత విద్యుత్ ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నేడు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ సరఫరా, కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం, 26వేల పాఠశాలల్లో చదువుతున్న 30 లక్షలకు పైగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, పేద విద్యార్థుల కోసం 40 శాతం డైట్ చార్జీలు పెంపు, 21 వేల పైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 30 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలను పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని, సన్న వడ్లే రైతులు పండించాలని, బోనస్ 500 చెల్లించి కొనుగోలు చేస్తామని, రేషన్ లో సన్న బియ్యం సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి సందేహం పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఆనాడు వైఎస్సార్ చేతుల మీదుగా రింగ్ రోడ్డు కట్టామని , నేడు వెంకన్న చేతుల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని అన్నారు. 50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మించి నిరుద్యోగ సమస్య పరిష్కరించేలా అంతర్జాతీయ కంపెనీలను తీసుకొని వస్తామని సీఎం తెలిపారు. నల్గొండ ప్రజల కష్టాల చూసి మూసి నది ప్రక్షాళన చేపట్టామని, మూసి ప్రాజెక్టు కట్టకపోతే నల్గొండలో ఎవరు బ్రతుకలేరని, మూసి ప్రాజెక్టు కట్టి నల్గొండ జిల్లాకు పరిశ్రమల వ్యర్థాల, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 10 సంవత్సరాల కేసిఆర్ పాలనలో నల్గొండ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ అవసరమైన పర్యావరణ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించిందని, ప్రతి నెలా రివ్యూ చేస్తూ యాదాద్రి పవర్ ప్లాంట్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశామని అన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు దగ్గర మోటార్ లను ప్రారంభించి రిజర్వాయర్ లోకి నీటి విడుదల చేశామని ఒక వైపు కరెంట్, మరో వైపు నీళ్ళు ఇంకోవైపు ప్రజా వైద్యశాలను నల్గొండ జిల్లాలో ఒకే రోజు ప్రారంభించామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొసం గతంలో 70 కోట్ల ఖర్చు చేస్తే నేడు 5 వేల కోట్ల బడ్జెట్‌లో కేటాయించి ఖర్చు చేస్తున్నామని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేవరకొండ ఎస్.ఎల్.బీ.సి సొరంగంలో 9.5 కిమీ పనులు మిగిలాయని, ప్రపంచంలో ఆధునిక సాంకేతిక తీసుకొని వచ్చి 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, ఉదయ సముద్రం క్రింద 6 నెలలో 50 వేల ఎకరాల, సంవత్సర కాలంలో లక్ష ఎకరాల్లో నీరు అందిస్తామని అన్నారు. మూసి నది క్రింద 3 కాలువలు మంజూరు చేసి రైతులకు పుష్కలంగా సాగు నీరు విడుదల చేస్తామని, సాంకేతిక కారణాల వల్ల 1.2 టిఎంసి లతో గండమల రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని, నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ మరమ్మత్తులు 100 శాతం పూర్తి చేస్తామని అన్నారు. నక్కల గండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నెల్లికల్లు లిఫ్ట్ 2 దశలో, డిండి ప్రాజెక్టు ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేస్తామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఆనాడు దివంగత నేత వైయస్సార్ హయాంలో కొట్లాడి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు 65 శాతం, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ను 75 శాతం పూర్తి చేసుకున్నా మని, గత 10 సంవత్సరాలుగా నల్గొండపై కక్ష కట్టి ప్రాజెక్టు పనులు నిలిపివేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కంపెనీలతో మాట్లాడి రెండవ బోర్ యంత్రం రిపేర్ చేస్తున్నామని, జనవరి నెలలో ఎస్ ఎల్ బి సి పనులు ప్రారంభించి 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని, బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ పనులు మూడు నెలల్లో పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. కనిగల్, తిప్పర్తి మండలాల్లో జూనియర్ కళాశాల పనులకు శంకుస్థాపన చేశామని, 300 కోట్లతో నిర్మించిన వైద్య కళాశాల ప్రారంభించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులకు శ్రీకారం చుట్టామని, దర్గా రొడ్డు కు 140 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. నల్గొండకు ఒక డెంటల్ కళాశాల ను నల్గొండ కు మంజూరు చేయాలని, శివన్న గూడెం, బస్వాపూర్, గండమల రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని,40 లక్షల జీవితాలకు ఆశ కల్పించే విధంగా మూసీ నది పునర్జీవన పథకం చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కప్ పై రూపొందించిన పాటలసిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల అయిలయ్య ,బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, కంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, జైవీర్ రేడ్డి , ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పర్యవేక్షించిన సి.ఎస్. శాంతి కుమారి


**హైదరాబాద్, డిసెంబర్ 07(సమయం న్యూస్) :**

డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం సాయంత్రం పర్యవేక్షించారు. సోమవారం 9వ తేదీ సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆవిష్కరణ చేయనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది పాల్గొంటారని, ఇందుకు తగు ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ సూచించారు. ఆవిష్కరణ సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మీడియా గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల వేదికకు సంబంధించిన ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు, ప్రజాప్రతినిధులకు, విఐపిలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.

## మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?

**నిరూపిస్తే...ఢిల్లీలో నడి బజారులో క్షమాపణలు చెబుతా**
**బిజెపి అధ్యక్షుడు నడ్డాకు ఇఎం రేవంత్ సవాల్**

**నల్లగొండ,డిసెంబర్7(సమయం న్యూస్):**



దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నల్గొండ కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తాము ఇచ్చిన ఉద్యోగాలు ఎక్కడైనా ఇస్తే.. ఢిల్లీ నడిబజార్ లో వచ్చి క్షమాపణ చెబుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దని కేంద్ర మంత్రి నడ్డాను హెచ్చరించారు. ఏడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 2004 కోట్ల రుణమాఫీ జరిగిందని.. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు. 24గంటల కరెంట్ ఇచ్చి 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రోజు 18గంటలు పనిచేస్తున్నామని.. అయితే, సోషల్ మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 16వేల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నెలకు 6500కోట్లు వడ్డీ కడుతున్నామని అన్నారు. సంక్రాంతి తర్వాత ఖచ్చితంగా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. సన్నాలే పండించండి.. 500 బోనస్ ఇస్తాం.. చివరి గింజ వరకు కొంటాం అని వ్యాఖ్యానించారు. రేషన్ దుకాణాల్లో, హాస్టల్ విద్యార్థులకు మీరు పండించిన సన్నాలతోనే అన్నం పెడతామని అన్నారు. నల్గొండకు 400కోట్లతో రింగ్ రోడ్డు, 35వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు, 50వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి తీరుతామంటే బీ ఆర్ ఎస్ అడ్డుపడుతోందని వివరించారు. మూసీ అడ్డుకునే ఏక లింగాన్ని మూసీలో ముంచండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటల నల్గొండ జిల్లా ప్రజలే మూసీ ప్రక్షాళనకు అడ్డువచ్చే వారిని చూసుకోవాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటూ.. పునరుజ్జీవనం చేసి గోదావరి జలాలు ఇస్తామని అన్నారు. కేసీఆర్ మూసీ ప్రక్షాళన వద్దంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఉండదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

## తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం

**ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా**
**జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

**హైదరాబాద్,డిసెంబర్7(సమయం న్యూస్):**

తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు.'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ.15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం బంగారం ఇస్తమని దగా చేసింది' అని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు సభలో పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌కు పిల్లను దూరంగా ఉంచాలి

**ఖమ్మం,డిసెంబర్7(సమయం న్యూస్):**

విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్క్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ఎ÷-లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే ఏమార్చడం

**పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్**
**ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, డిసెంబర్7 (సమయం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా?. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ఆర్ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి హామీ అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

**మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే ఓ సర్వే ప్రతినిధి వెల్లడి**
**షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్,డిసెంబర్7 (సమయం న్యూస్):**

కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అప్పుడే బోర్ కొట్టిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

**హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్**

**హైదరాబాద్, డిసెంబర్7 (సమయం న్యూస్):**

తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది.

## ఏపీలో కూటమి వచ్చాక విద్యారంగం నిర్వీర్యం : మేరుగ నాగార్జున

**అమరావతి,డిసెంబర్7(సమయం న్యూస్):**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమయ్యిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు మేరుగ నాగార్జున ఆరోపించారు. శనివారం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యామీట్లను దగా మీట్లుగా అభివర్ణించారు. వైసీపీ హయాంలో విద్యా క్యాలెండర్ ప్రకారం ఫీజులు అందేవని పేర్కొన్నారు. రూ. 72వేల కోట్లు కేటాయించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వెల్లడించారు. ప్రభుత్వం రూ. 3,900 కోట్ల బకాయిలను విడుదల చేయడం లేదని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం పెడితే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని , ప్రభుత్వ కుట్రలకు విద్యారంగం పూర్తిగా నాశనమైందని విమర్శించారు. ఉన్నత విద్యామండలిలలో ఇరవై మంది వైస్ ఛాన్సలర్లను బెదిరించి రాజీనామాలు చేయించి ఇప్పటి వరకు ఎవరినీ కూడా భర్తీ చేయలేదని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను కాకుండా ప్రైవేట్ పాఠశాలు అభివృద్ధి చెందాలనే కుట్రతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులున్నాయని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని వర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌ను ఎందుకు నియమించడం లేదని దుయ్యబట్టారు.

## కుప్పంలో రెండు థియేటర్లు సీజ్

**చిత్తూరు, డిసెంబర్7(సమయం న్యూస్):**

చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్ధాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

## రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ సంతోషకరం

**సోలార్ విద్యుత్ ఒప్పందాల ముడుపులపై విచారణ ఎక్కడ? : వైఎస్ షర్మిల**




**అమరావతి,డిసెంబర్7 (సమయం న్యూస్):**

రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు.

## ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

**అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం**

**న్యూఢిల్లీ, డిసెంబర్7(సమయం న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

## హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

**హైదరాబాద్, డిసెంబర్7 (సమయం న్యూస్):**

హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే ఆటో షో

**నిజామాబాద్, డిసెంబర్7 (సమయం న్యూస్):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే ఆటో షో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ హాజరయ్యారు. ఎస్బీఐ డీజీఎం బిజయ్ కుమార్ సాహూ, యూబీఐ ఏజీఎం ప్రవీణ్ వేణుగోపాలన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో 4వ ఎడిషన్ ఆటో షో మొదలవడం పట్ల అతిథులు హర్షం వ్యక్తం చేశారు. నగరవాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ఆటో షో దిగ్విజయం కావాలని వారంతా ఆకాంక్షించారు. మొత్తం 17 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఔత్సాహిక కొనుగోలుదారులందరికీ అన్ని రకాల వాహనాలను ఒకే వేదికపై అందించాలన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' గత మూడేండ్లుగా దిగ్విజయవంతంగా ఆటో షోను నిర్వహిస్తున్నది. ప్రజల స్పందనను స్ఫూర్తిగా తీసుకుని మరోసారి వాహన ప్రదర్శనకు ఏర్పాట్లు చేసింది. శని, ఆదివారాల్లో ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ఆటో షోకు వచ్చే సందర్శకులకు ప్రవేశం ఉచితం. కాలానుగుణంగా వస్తున్న మార్పులతో పాటు వాహనదారుల అభిరుచికి అనుగుణంగా మార్కెట్‌లోకి వస్తున్న అధునాతన వాహనాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచనున్నారు. అలాగే, వాహనాల కొనుగోలుకు అవసరమైన లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కూడా ఇక్కడ కొలువుదీరనున్నాయి. కియా, మారుతి, నిస్సాన్, హ్యుండాయ్, నెక్సా, టాటా, రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో, హెూండా, టీవీఎస్, ఏథార్, చేతక్ తదితర కంపెనీలు షోలో పాల్గొంటున్నాయి. యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా సందర్శకుల కోసం ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేశాయి.

## విరాళం దాతలకు సంవత్సరానికి మూడుసార్లు వీఐపీ బ్రేక్ దర్శనాలు

**తిరుమల,డిసెంబర్7 (సమయం న్యూస్):**

ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది. దాతల దర్శన సమయంలో సంవత్సరానికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్, మొదటిసారి దర్శన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సంవత్సరానికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు, విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుంచి 25 సంవత్సరాల పాటు ఈ సేవలు అందుతాయని స్పష్టం చేసింది.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం తెలుగు దినపత్రిక

# ఇంకేప్పుడు నటించొద్దు అన్నారు..? : రష్మిక

'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.



## అమీర్‌ఖాన్ తనయుడితో సాయిపల్లవి ప్రేమకథ



దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు. ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీవల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## చిరంజీవి విశ్వంభరా ఆరోజైనా..?

చిరంజీవి 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా సంక్రాంతికి రావాల్సింది. కానీ 'గేమ్ చేంజర్' సంక్రాంతికి వస్తుండటంతో 'విశ్వంభర'ని వాయిదా వేయాల్సొచ్చింది. ఇటీవలే చిత్రీకరణ పూర్తిచేశారు. రిలీజ్ డేట్‌ని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయడానికి నిర్మాతలు వి.రామకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డిలు సన్నాహాలు చేస్తున్నారట. ఇదిలావుంటే.. అటు ఇటుగా అదేటైమ్‌లో ప్రభాస్ 'రాజా సాబ్' సినిమా కూడా విడుదలకు సిద్ధమవున్నది. ఏప్రిల్ రెండోవారంలో 'రాజా సాబ్' రిలీజ్ కానున్నట్లు గతంలోనే చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే.. ప్రభాస్ అనుబంధ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న 'విశ్వంభర'కు పోటీగా, ప్రభాస్ 'రాజా సాబ్' రావడం జరిగే పని కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏమవుతుందో చూడాలి. ఇదిలా వుండగా ఇటీవలే చిరంజీవి కొత్త సినిమా ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించనున్నారు. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సెట్స్ మీదకు వెళ్లనుందని సమాచారం.





## హీరోయిన్‌ను పెళ్లాడిన కలర్‌ఫొటో డైరెక్టర్

కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కలర్‌ఫొటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్ రాజ్. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందిని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో సినిమా ప్రకటించాడని తెలిసిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

## పుష్ప.2కు అండగా నిలిచన జాన్వీకపూర్

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.





Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek art printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10,GROUND FLOUR budha bhavan m.g.road secundrabad 03. Ali publicacstion Hyderabad, www.samayam.net.
Mobile no. 98660 19778, 89789 60131.